# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 30న మహబూబ్నగర్ జిల్లాకు రానున్న సందర్భంగా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీడీ. జానకితో కలిసి సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30 న (శనివారం) జరగనున్న రైతు దినోత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పూర్తి జాగ్రత్త,బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రఘునందన్ రావు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి శ్రీనివాస్ రాజు,ప్రభుత్వ సలహాదారు గోపి, వ్యవసాయం శాఖ కమిషనర్ అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 26 నవంబరు 2024 పేజీలు 8

## వనపర్తి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- అన్ని రకాల సౌకర్యాలు కలిగించే విధంగా త్వరలోనే హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డులు జారీ చేస్తాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** గడిచిన అసెంబ్లీ ఎన్నికలో నన్ను నియోజకవర్గం నుండి గెలిపించండి పెద్ద జీతగాడిలా నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారంగా పని చేస్తున్నానని ఏమైనా ఇబ్బందిగా అనిపించినట్లయితే నేరుగా నా ఛాంబర్ కీ చెబితే మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వం నుండి మంజూరు అయిన 225 మండి 45 లక్షల సి ఎం సహాయ నిధి, 359 మండి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకుల తో కలిసి ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అంటే నాకు ఒక్కడికే సంబందించిన కార్యాలయం కాదని ఇది ప్రజల ఇల్లు అందుకే మీ అందరి సమక్షంలో సి ఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమం ను నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలనుండి కుర్చీలో ఉండి అధికారం పోయేసరికి ఎం చేయాలో అర్థం కాకా ఇష్టానుసారంగా మాట్లాడుతు కొడంగల్, కొండారెడ్డి పల్లి కీ వెళ్లి లొల్లి పెడుతున్నారన్నారు. గడిచిన సంవత్సరాల కాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎంత చేసామో ప్రజలకు వివరిస్తూ ప్రజా పాలనా విజయోత్సవాలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం గడిచిన 10 ఏండ్ల కాలంలో రూ 7 లక్షల 27 వేల కోట్లు అప్పు పెడితే వాళ్లు తీసుకుని వచ్చిన వాటికీ నెలకు 6 వేల కోట్లు మిత్తి లు కడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లో అన్ని అమలు చేస్తూ వస్తున్నామన్నారు. ప్రాజెక్టు లు అభివృద్ధి ఎలా చేయాలో కాంగ్రెస్ ప్రభుత్వం కు తెలుసునని కబ్జాదారుల నుండి నేర్చుకోవాల్సిన అవసరం మా ప్రభుత్వం కు లేదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయినా 48 గంటల్లో ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 32 లక్షల మందికి 18 వేల కోట్లు రుణమాఫీ అయిందని కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంతమంది కీ కాలేదని అలాంటి వారికీ ఈ నెల 30 వ తేదీన మహబూబ్ నగర్ కు సి ఎం వస్తున్నారు అప్పుడు పూర్తి అవుతుందని రైతుభరోసా ఎకరానికి 15 వేలు కూడా ప్రారంభం అవుతుందన్నారు . 10 ఏండ్ల నుండి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత 50 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడం

మిగతా 2లో





## అట్టహాసంగా ప్రమాణస్వీకారం

### - మున్సిపల్ చైర్ పర్సన్‌గా కోనేటి పుష్పలత



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్‌గా కోనేటి పుష్పలత సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఇతర కౌన్సిలర్ల సమక్షంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు అవకాశం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పలువురి శుభాకాంక్షలు : ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపతి రెడ్డి, మల్లెబోయిన్ పల్లి సింగల్ విండో చైర్మన్ మల్లేష్ యాదవ్, ముఖ్య నాయకులు శంకర్ నాయక్, పార్టీ యువత మండల అధ్యక్షులు వల్లూరి వీరేష్, యువత రాజాపూర్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, నియోజకవర్గ యూత్ వింగ్ నాయకులు పాల్గొని నూతన చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపారు.



## అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - చెంచుల ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామాలలో, పట్టణాలలో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టం కడుతున్నదని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని శ్రీరంగాపురం, కే.సి తండా పాలలో గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన, ఎర్ర పెంటలో 60 లక్షల వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎర్రపెంటలో చెంచు గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచుపెంటల్లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెంచుపెంటల్లో వసతులను కల్పించడంతోపాటు చెంచుల జీవనోపాధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇల్లు లేని నిరుపేదలను గుర్తించాలని శ్రీరంగాపురం గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. అటవీ ప్రాంతంలోని చెరువుల్లో చేపలు పట్టే చెంచు గిరిజనులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. నాగరిక జీవనానికి దూరంగా అడవుల్లో నివసించే ఆదివాసి చెంచు గిరిజనులు స్వయం సమృద్ధితో ఆర్థిక పరిపుష్టి సాధించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా చెంచులకు సంక్షేమ పథకాలను అందించి జీవన నైపుణ్యాలను పెంపొందించు తామని, జీవనోపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటిడిఏ నుంచి వచ్చిన పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కే సి తాండలో ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ సమర్థవంతమైన పాలనలో రాష్ట్రం పురోభివృద్ధి చెందుతున్నదని అందుకే విజయోత్సవాలను జరుపుతున్నట్టు తెలిపారు.



మిగతా 2లో

## అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ విజయోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పారదర్శకంగా కాంగ్రెస్ ప్రజాపాలన సాగుతున్నదని ప్రభుత్వ పథకాల వల్ల పల్లెలు ప్రగతి పథంలో సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ఎనిమిది సబ్ స్టేషన్ లలో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉందని ఏఈ శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 132/33 కె.వి సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు జరుగుతున్న దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. జాజాల, సిరిసనగండ్ల, వెల్దండ, వంగూరు, కల్వకుర్తి- 1, జకినాలపల్లి, మార్చాలా, కాటన్ మిల్ -1 సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ కోరారు.

## నేషనల్ కరాటే ఛాంపియన్ బంగారు పతకం సాధించిన విద్యార్థులు వి. వెన్నెల



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలో కస్తూరిబా గాంధీ స్కూల్ నుండి జడ్చర్ల మండలంలో 20 లో నేషనల్ కరాటే చాంపియన్ షిప్ 2024బి25 మెదటి బహుమతి తో పాటు బంగారు పతకం సాధించిన విద్యార్థులు వి.వేన్నెల, వై.అపర్న,,కే.శ్రీలత,కే.గంగోత్రి, కే.సోను,రెండవ బహుమతితో పాటు వేండి బహుమతి సాధించిన విద్యార్థులు వి.నందిని, ఎస్.స్రవంతి, వి.లాలిత,ముడవ బహుమతి తో పాటు సాధించిన విద్యార్థులు కే.లక్ష్మీ,కే.అనిత, పి.కీర్తాన, నాలుగువ బహుమతి తో పాటు సాధించిన విద్యార్థులు పి.సాహితి,వై.వైష్నావి,జే.సావిత్రి,ఈ విద్యార్థులను అభినందనలు తెలియజేయడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, లక్ష్మి బాయి, పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న %బూజజ% ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఈ రాములు . మాజీ ఎంపీపీ శాంతి రంగ్య నాయక్. మాజీ కో ఆప్షన్ రహీం. మాజీ ఎంపిటిసి అక్బర్ , రిటైర్ ముంత్తాజ్ సుమన్ పాల్గొనడం జరిగింది.

## నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

- మల్లె బోయినపల్లి నీటిశుద్ధి కేంద్రం పరిశీలన



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. జడ్చర్ల మున్సిపాలిటీకి నీటి సరఫరా జరుగు మల్లెబోయినపల్లి నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ గ్రిడ్ ఇ ఇ వెంకట రెడ్డి, జడ్చర్ల మునిసిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డితో చర్చించి రాబోయే రోజులలో నీటి సరఫరా సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మహబూబ్నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కుడా మిషన్ భగీరథ నీరు సరిపడా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిపేర్ లో ఉన్న స్టాండ్ బి పంపును వెంటనే రిపేర్ పూర్తి చేసి అందుబాటులో ఉండేలా చూడాలి అని సూచించారు.కలెక్టర్ తో పాటు మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యం

### - కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి - టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. నరేష్ రెడ్డి



**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. నరేష్ రెడ్డి ఆరోపించారు. సోమవారం అమరచింతలో నరేష్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధించిన కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆయన ఆరోపించారు. గత పదేండ్ల బీ ఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్ల, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లాంటి పథకాలను తీసుకోవచ్చి ప్రజలకు అమలయ్యే విధంగా పరిపాలన సాగించారని నరేష్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని తక్కువ కాలంలోనే కోల్పోయిందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలపై క్షేత్రస్థాయిలో ఉద్యమకారులతో, ముఖ్య పార్టీ శ్రేణులతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలందరూ ధైర్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపు నిచ్చారు.

## జిల్లాలో విద్యా వికాసానికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారాన్ని అందించాలి

### - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో విద్యా వికాసానికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించడం శుభపరిణామమని అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. నిర్మాణ్ పాట్నర్ షిప్ మేనేజింగ్ స్వచ్ఛంద సంస్థ వారు వనపర్తి జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సోమవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అదనపు మరుగుదొడ్లు, డైనింగ్ షెడ్ లకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలక్టర్ మాట్లాడుతూ జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి చొరవతో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వనపర్తి పట్టణంలోని కేజీ.బి.వి విద్యాలయంలో విద్యార్థినులకు అదనపు మరుగుదొడ్లు నిర్మాణం చేయగా జిల్లా కలక్టర్ ప్రత్యేక నిధులతో డైనింగ్ షెడ్ నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. వీపనగండ్ల కేజీ.బి.విలో సెప్టింక్ ట్యాంక్ నిర్మాణం, పెద్దమందడి కే జి.బి.వి.లో మురుగు నీటి కాలువ నిర్మాణం నిర్మాన్, వివిఫై ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.సి.డి ఓ శుభలక్ష్మి తో పాటు స్వచ్ఛంద సంస్థ తరపున డైరెక్టర్ అర్చన, సురేష్, మేరీ మెర్సీ, గంప నిఖిల్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - లైంగిక పునరుత్పత్తి ఆరోగ్య హక్కులపై అవగాహన సదస్సు




**లింగాల,మేజర్ న్యూస్:** బాలల హక్కుల పరిరక్షణకై ప్రతి ఒక్కరు కృషి చేస్తూ బాలలను రక్షించాలని బాలల సంక్షేమ సమితి చైర్మన్ లక్ష్మణరావు అన్నారు. శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో అంబటిపల్లిలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో బాలల రక్షణ ఉత్పత్తి ఆరోగ్య హక్కులపై హెల్త్ కమ్యూనిటీకి, పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడి టీచర్లకు, ఆశ వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు వారి వారి ప్రాంతాలలో రక్షణ లేకుండా ఇబ్బందుల పాలవుతున్నారని ఎన్నో హక్కులు ఉన్న వాటి ఆచరణ లేకపోవడం వల్ల బాల్యవివాహాలు, బాల కార్మికులు, మొదలుకు సమస్యలు అధికమవుతున్నాయి. ప్రతి ఒక్కరూ క్రింది స్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా దీనిలో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్ల పాత్ర చాలా ఉందని చెప్పారు. అమ్మాయిలు అందరికీ కనీస వివాహ వయస్సు 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాతనే వివాహం చేయాలని తెలియజేశారు. లైంగిక పునరుత్పత్తి మరియు ఆరోగ్య హక్కు గురించి మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్ వివరించారు. సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ కౌమార దశలో అమ్మాయిలు తీసుకోవాల్సిన ఆహారం తెలుసుకోవాల్సిన విషయాలు ఆశ వర్కర్లు మరియు అంగన్వాడి టీచర్లు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలకు చాలామంది గురవుతున్నందు వాటి నుండి దూరంగా ఉండాలని కొత్త కొత్త లింకులను కొత్త వ్యక్తులు నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కొన్ని వేల కోట్లు సైబర్ మోసం ద్వారా బదిలీ అవుతున్నందున అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాల సంక్షేమతి సమితి సభ్యులు విష్ణు, శ్రామిక వికాస కేంద్రం కోఆర్డినేటర్ తిరుపాల్, చైల్డ్ లైన్ సభ్యులు ప్రమీల మరియు హెల్త్ సూపర్వైజర్, అంగన్వాడి సూపర్వైజర్ ఏఎన్ఎంలు, కమ్యూనిటీ లీడర్స్ పాల్గొన్నారు.

## అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పావలా వడ్డీకి మహిళల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిందని నేడు సి ఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తో మహిళలకు ఉచితంగా రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అన్ని రకాల సౌకర్యాలు కలిగిన విధంగా హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ఇస్తున్నాం దీనివల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక్క కార్డు తో పని మొత్తం అయిపోతుందని ఎమ్మెల్యే వివరించారు. విద్యాపర్తి ఉన్న వనపర్తి లో 150 కోట్ల తో ఇంటిగ్రెటెడ్ విద్య హబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు సంబందించిన జి వో ఇటీవల మంజూరు కావడం జరిగిందని, ఈ పాఠశాలలో 4 వ తరగతి నుండి డిగ్రీ వరకు ఉంటుంది ఏ రంగంలో వెళ్ళుతారో అందులోనే ట్రేనింగ్ ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యమంత్రి చదివిన పాఠశాల, కళాశాల త్వరలో రూ 160 కోట్ల తో పాఠశాల కళాశాల రూపు రేఖలు మారుతుందన్నారు. వనపర్తిలో పని పాట లేనోలు ఇష్టా రీతిగా మాట్లాడుతున్నారని పనులు చేసిన కూడా బిల్లులు రాకుండా వారికీ తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత రూ 250 కోట్లు కాంట్రాక్టర్లకు పెండింగ్ లో ఉంటే వాళ్లకు బిల్లులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ని కాలనీలో ఉన్న సమస్యలను పట్టించుకోకుండా టఫ్ ఐ డి సి నిధులను చెరువులకు కుంటలకు వాడరని రేపు డిసెంబర్ నెలలో . రూ 35 కోట్ల తో జిల్లా కేంద్రం లోని ప్రతి వార్డు లో సిసి రోడ్డు డ్రైనేజి లు నిర్మించి శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీ లో తాగు నీటికి కొన్ని చోట్ల ఇబ్బందులు ఉన్నాయని నా దృష్టి కీ రావడం జరిగింది భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక లు సిద్ధం చేయడం జరిగిందని త్వరలోనే సమస్య ను పరిష్కారించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రూ 35 కోట్ల తో పెద్ద మందడి, 5 కోట్లు ఖిల్లా ఘనపురం, 10 కోట్ల తో పెబ్బేరు రోడ్డు సుందరి కరణ చేసేందుకు ప్రణాళిక లు సిద్ధం చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 21 వ తేదీన జిల్లా కేంద్రం లో 150 కంపెనిలతో జాబ్ మేళా పెట్టడం జరుగుతుందని ఈ జాబ్ మేళా వల్ల దాదాపు 600 మంది కీ ఉద్యోగాలు ఇప్పిచడం జరుగుతుందన్నారు. రూ 1000 కోట్లు చిన్న సన్న కారు పరిశ్రమల ఏర్పాటు కోసం ఇవ్వడానికి వనపర్తి, నాగర్ కర్నూల్ యువత రుణ మేళా ను నిర్వహించడం జరుగుతుందని ఈ రుణ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొన్ని సోషల్ మీడియా, కొన్ని ఛానెల్స్, కొన్ని పత్రికలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల మాటలు నమ్మల్సిన అవసరం లేదు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందన్నారు.

***గత ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించిన సందర్భాలు లేవు***

అభివృద్ధి కార్యక్రమం లో ఏ రోజు కూడా ప్రోటోకాల్ పాటించిన సందర్భాలు లేవు ప్రజా ప్రతినిధులు మాకు అవసరం లేదు అని మాజీ మంత్రి చెప్పిన చాలా సందర్భాలు ఉన్నాయని కౌన్సిలర్ చీర్ల సత్యం అన్నారు. మాజీ మంత్రి కలవాలంటే గెట్ దగ్గర సెంట్రీ ని పెట్టి ఎవరిని కలువకుండా నియంత పాలన చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

**- కౌన్సిలర్ చీర్ల సత్యం**

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలోని సర్వారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగ పరుచు కొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 బి గ్రేడ్ ధాన్యానికి 2300 మద్దతు ధర లభిస్తుందని సోనా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో విజయభాస్కర్ ఎంఆర్ ఐ వసీం ఏపిఎం చంద్రయ్య సీసీ శంకర్ మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, జనార్ధన్ గఫూర్ గ్రామ సంఘం అధ్యక్షురాలు సరిత వివో ఏ విమల రైతులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి : గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి




**గండీడ్ మేజర్ న్యూస్:** యువత స్వయంకృషితో ఆర్థికంగా ఎదగాలని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం గండీడ్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాఫీ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలి అంటే ఏదో ఒక పని చేసుకోవాలన్నారు. వారు ఉపాధి పొందుతూ మరి కొందరికి ఉపాధి కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ ను నిర్వహిస్తున్న యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, కొండారెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ - జిల్లా ఆసుపత్రిలో పండ్లు పంపిణి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం మైత్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్న విద్యుత్ శాఖ లైన్‌మెన్ సత్యం కుమార్తె శ్రావణి జార్జియా దేశంలో మెడిసిన్ చేస్తున్నారు. శ్రావణి బర్త్ డే నవంబర్ 25 నేపథ్యంలో సోమవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో వైద్య సిబ్బంది, వైద్య సేవలు పొందుతున్న వారికిరూ :25000 ఆపిల్ పండ్లు, అరటిపండ్లు అందజేశారు. శ్రావణి విజయవంతంగా మెడిసిన్ ఎం బిబిఎస్, ఎండి పూర్తిచేసుకు రావాలని ఆసుపత్రి సిబ్బంధి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వై.సత్యం, రిటైర్డ్ ఆర్మీ శాంతయ్య, రమణ, గంగాధర్, తధితరులు పాల్గొన్నారు.

## వల్లభాపుర క్షేత్రంలో సత్యనారాయణ స్వామి వ్రతం, కార్తీక వనభోజనాలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ వల్లభాపురం క్షేత్రంలో ఆళ్లగడ్డ వేదవతి శ్రీనివాస్ , ఆళ్లగడ్డ శ్రీరాములు సరస్వతి, ఆళ్లగడ్డ లక్ష్మీనారాయణ జయశ్రీ దంపతులచే పసుపుల నది ఒడ్డున ఉసిరి చెట్టు కింద సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు, కార్తీకమాసం రోజున వ్రతాలు, అన్నదానాలు చేయడం వల్ల సత్ఫలితాలు కలుగుతాయని, అందరూ సుభిక్షంగా ఉండాలని,అందరికి మేలు చేరగాలని ఈ వ్రతం చేసినట్లు ఆ దంపతులు తెలియజేశారు, వచ్చిన భక్తులు కార్తిక మాసంలో నది స్నానం చేసి, కార్తీకదీపం నదిలో వదిలారు, వచ్చిన భక్తులందరూ వ్రతంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం ఉసిరి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉసిరి చెట్టు కింద కార్తిక వనభోజనాలను చేశారు,ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఫ్యామిలీ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం,పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌లలో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్‌నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి నవాబ్ పేట, హన్వాడ పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది విధులు, స్టేషన్స్ రికార్డ్స్ లను తనిఖీలు చేసి పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. ననవాబ్ పేట పోలీసు స్టేషన్ ఫిర్యాదుదారులను సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని టౌన్ ఎస్ ఐకి సూచనలు జారీ చేశారు. అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తరచూ ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు తరచూ పాల్పడే వారి పై సస్పెక్ట్, రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని, స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, ఇసుక, పీడీఎస్ రైస్, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని , విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 5%o% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు, గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, మరియు అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఎస్పై గారికి సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో పరదర్శక ఇన్విస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, వెంకటేశ్వర్లు, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కోస్గిమున్సిపల్ కమిషనర్ నాగరాజు



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మద్యాహన్న భోజన ఏజెన్సీ నిర్వహకులకు కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు సూచించారు. సోమవారం నారాయణపేట్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మద్యాహన్న భోజనంను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతిరోజు భోజన వేళల్లో తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని అన్నారు. వంటగదులను పరిశుభ్రంగా ఉంచేవిదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి భోజనానికి ముందు చేతులను శుభ్రం చేసుకునే విదంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వంటగదులు, పాఠశాల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వంటలు చేసేముందు ఏజెన్సీ నిర్వాహకులు సరుకులను పరిశీలించి, నాణ్యమైన వస్తువులను ఉపయోగించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయుల తో కలిసిభోజనచేశారు. ఈసందర్బంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ రెడ్డి,కూర శివ రాములు సిబ్బంది వున్నారు.

## కాంట్రాక్టు ఏఎన్ఎం, ఎంపీహెచ్ఏ లకు రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందించిన ఏఎన్ఎంలు



**ఐజ మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్యశాఖలో 2000 సంవత్సరాల నుండి నేటి వరకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు రెగ్యులరైజేషన్ కనీస వేతనాలు ఇతర చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని దశాబ్దాల తరబడి దశల వారి ఆందోళనలు పోరాటాలు నిరవధిక సమ్మెలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు స్పందించక పోవడమే కాక సమ్మేళ సందర్భంగా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంలో న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం 2023 లో మెమో నెంబర్ 7716/జి/2023 ద్వారా ముగ్గురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఏఎన్ఎంలతో సమావేశం జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని మెమోలో పేర్కొన్నారు. కానీ ఈ కమిటీ ఇప్పటివరకు సమావేశం కాలేదు. పైగా ఈ రిపోర్టు లేకుండానే 2024 డిసెంబర్ 29వ తేదీన రాత పరీక్ష ఉంటుందని ప్రకటించిన వెంటనే ఏఎన్ఎంలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు, ప్రభుత్వం వెంటనే త్రిసభ్య కమిటీని ఏఎన్ఎంలతో సమావేశపరిచి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామని ఏఎన్ఎంలు అన్నారు. వారి డిమాండ్స్ ఏఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి, సర్వీస్ వైటేజి 50 మార్కులు ఇవ్వాలి, వయో పరిమితిని ఎత్తివేయాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, ఎక్స్గ్రేషియా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి, జనాభా ప్రాతిపదికన సబ్ సెంటర్లను పెంచాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎన్ఎంలు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప



**ఐజ మేజర్ న్యూస్ :** సోమవారం రోజు ఐజ మండలం ఉప్పల గ్రామం రైతు వేదిక దగ్గర మాజీ శాసనసభ్యులు ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సన్న రకాలకు బోనస్ 500 రూపాయలు తేమశాతం 17 ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 సాధారణ రకం వరి ధాన్యానికి 2300 రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు, తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలమైన రైతులకు ఎలాంటి మేలు చేయని కెసిఆర్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వివిధ సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకోవడమే కాక రైతులను ఆదుకునేందుకు మన రాష్ట్రంలో ఎక్కువగా పండించే వరి పంటకు బోనస్ కింద అందిస్తున్న నగదును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో దొడ్డెప్ప తో పాటు ఐజ మండల అధ్యక్షుడు జయన్న మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాజీ సర్పంచ్ లక్ష్మన్న ఏఓ జనార్ధన్ ఏఏఓ స్వాతి ఏపీఎం అన్నపూర్ణ కృపానద్దం మాజీ ఎంపీటీసీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిమ్మారెడ్డి కర్రెన్న మహేష్ కిరణ్ మైనర్ బాబు లాల్ గౌడు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సకాలంలో ఉపకార వేతనాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు సకాలంలో ఉపకార వేతనాలు అందిస్తుందని నారాయణ పేట శిక్షణా కలెక్టర్ గరీమ నరులా అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపకార వేతనాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ట్రైని కలెక్టర్ గరిమ నారుల్ల మాట్లాడుతు విద్యార్థులు ఉపకారవేతన్నా కోసం ఫార్మాట్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలనీ సూచించారు. డిఎస్సిడిఓ ఉమాపతి, జిల్లాఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి సుదర్శన్ రావ్, కళాశాలల ప్రధా నాచార్యులు నారాయణగౌడ్, వివిధ కళాశాలల ప్రదానాచార్యులు, ఎస్సి అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది, పూజారి నర్సింహులు, వసంత్ ఖలీద్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
26 నవంబరు 2024

## 17వ వార్డు బీసీ కాలనీలో ఇల్లు కట్టుకున్న వారికి ఇంటి నెంబర్లు ఇవ్వాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని 17వ వార్డు బీసీ కాలనీలో 2012లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు అప్పటినుండి ఇప్పటివరకు వందలాది పేదలు అప్పులు చేసి ఇల్లు కట్టుకుని జీవిస్తున్న ఇప్పటి వరకు ఇంటి నెంబర్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాలనీలో రోడ్ల సమస్య తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని కనీస వసతులు కూడా కాలనీలో లేవు అని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇండ్లు కట్టుకున్న వారికి రెగ్యులరైజ్ చేసి ఇంటి నెంబర్లు ఇవ్వాలని బీసీ కాలనీ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కాషన్న బీసీ కాలనీ ఇండ్ల పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్, చారి పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యం రాని పెన్షన్ లు,అధికారులు ఇకనైనా స్పందించాలి బీజేపీ మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో అన్ని గ్రామములలో ఉన్న ప్రజలకు ఈ నెలలో రావలిసిన వృద్యాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ లు ఇప్పటిదాకా రాలేదు. దీనిపై బీజేపీ మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్ సోమవారం అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్బంగా అజయ్ గౌడ్ మాట్లాడుతూ పక్కనే ఉన్న నాగర్కర్నూల్ జిల్లాలో గత ఐదు రోజుల నుండి పిన్షన్ ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని, కానీ మన జిల్లా పరిధిలో ఏ గ్రామంలో కూడా ఇప్పటి వరకు ఇవ్వడంలేదని, దానికి కారణాలు అధికారులను శనివారం అడిగితే సాంకేతిక కారణాల వల్ల పిన్షన్ జాబితా విడుదల కాలేదని, సోమవారం రోజు వస్తాయని చెప్పారు కానీ, సోమవారం నాడు ఎలాంటి సమస్య పరిస్కారం కాలేదు, ప్రజలకు పిన్షన్ లు ఇవ్వలేదు, పిన్షన్ రాకపోవడం తో వృద్దులు, వికలాంగుల పోస్ట్ ఆఫీస్ ల వద్ద పడిగాపులు కస్తున్నారు. లబ్ధిదారులకు పిన్షన్ రాకపోతే వారు చాలా ఇబ్బందులు గురవుతారని, వారికి మందులు, భోజన ఖర్చుల కోసం అప్పులు చేయవలసి వస్తుంది, ఇప్పటికైనా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు స్పందించి లబ్ధిదారులకు పిన్షన్ ఇవ్వాలని కోరారు.

## మాలల సింహ గర్జన వాల్ పోస్టర్ విడుదల



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో సోమవారం మాలల సింహ గర్జన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు పి శ్రీశైలం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుందా మల్లికార్జున్ ఎనుపోతుల అనిల్ ప్రభాకర్ సాల్వాది అంతయ్య దొడ్డి విష్ణు తిరుమలేష్ నందు పాండు చెన్నయ్య భగవంతు పుల్లయ్య శివ శ్రీశైలం శ్యాంసుందర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం బీటీ రోడ్డు మరమ్మత్తుల పనులపై నిరసన



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి నుంచి కొంకనివాని పల్లె వరకు వేసిన బీటీ రోడ్డు మరమ్మత్తుల పనులను నాసిరకంగా వేశారని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబు మాట్లాడుతూ ఇటీవల మరికల్ పోయే ప్రధాన రహదారిలో గుంతలతో రోడ్డు పాడైపోయినందువల్ల ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో 9 లక్షలతో మరమ్మతు పనులను చేపట్టారని తెలిపారు. సదర్ కాంట్రాక్టర్ ఆ రోడ్డు మరమ్మత్తుల పనులను నాసిరకంగా వేయడంతో మళ్లీ ఆ రహదారి లో గుంతలు పడి రోడ్డు ధ్వంసం అయిందని ఆయన ఆందోళన చెందారు. రోడ్డు మరమ్మత్తుల పనులను చేపట్టిన కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**చారకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కేజీబీవీ కళాశాల అదనపు గదుల నిర్మాణానికి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. అనంతరం విశ్వ మంజుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కేజీబీవీ కళాశాల అదనపు నిర్మాణానికి రూపాయలు 3.25 కోర్టు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవన నిర్మాణానికి నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. విద్యార్థులు చిన్నప్పటినుండి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కేజీబీవీ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ,ప్రహరీ గోడ , బాత్రూమ్స్, ఫర్నిచర్, కంప్యూటర్, వెయిటింగ్ రూమ్ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఓ మంజుల ఎమ్మెల్యే వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ త్వరలోనే సమస్యలన్నీటికి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించి పాఠశాల బలోపేతం , విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. అనంతరం కేజీబీవీ లో పనిచేస్తున్న టీచర్లకు పే స్కేలు తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు టీచర్లు వినతి పత్రం అందజేశారు. డిఇఓ గోవిందరాజులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి జిల్లాలోనే ఇంటర్, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జెల్లా గురువయ్య గౌడ్, తహసిల్దార్ సునీత, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, జిసిడిఓ శోభారాణి, ఎంఈఓ ఝాన్సీ రాణి, జిహెచ్ఎం భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకట యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బలరాం గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి మహేందర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, మాజీ సర్పంచులు ఆంగోతు నరేష్ నాయక్, నాయిని మహేష్, ప్రశాంత్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలను ఎదుగుతాం

- పేదింటి గిరిజన బిడ్డలు ఎంబిబిఎస్ సీటు సాధించడం అభినందనీయం
- ప్రశంసించిన సింగరేణి సిఎండి బలరాం నాయక్
- సీటు సాధించిన ఇద్దరు విద్యార్థినిలకు 50 వేల ఆర్థిక సహాయం





**బాలానగర్, మేజర్ న్యూస్ :** విద్యాతోనే ఉన్నత శిఖరాలకు ఎదుగుతామనీ నేటి యాంత్రిక జీవనంలో విద్యతోనే మానవ జీవన మనుగడ సాధ్యమవుతుందని, పేదింటి గిరిజన బిడ్డలు ప్రభుత్వ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం నిజంగా అభినందనీయమని సింగరేణి సీఎండి, బాలానగర్ మండలం తిరుమలగిరి వాసి ఐఆర్ఎస్ బలరాం నాయక్ అభినందించారు. సోమవారం ఈ మేరకు బాలనగర్ మండలం తిరుమలగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని బాల్య నాయక్ తండాకు చెందిన సెంట్రింగ్ మేస్త్రి బద్య కూతురు నేనావత్ సంగీత, కేశ్య నాయక్ తండాకు చెందిన కీర్తిశేషులు గోపాల్ బుజ్జి దంపతుల కూతురు శ్రీలతలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు చెప్పి ఒక్కొక్కరికి 25 వేల చొప్పున 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో మంచి ర్యాంక్ సాధించి మహబూబ్ నగర్ పట్టణంలో ఉన్న ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిండం గొప్ప విషయమని కొనియాడారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన శ్రీలత కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల బలరాం నాయక్ హర్షం వ్యక్తం చేశారు. తన వంతు సహాయంగా తన తండ్రి స్వర్గీయ హ్యాన్యా నాయక్ పేరు మీదుగా హూన్య నాయక్ ఫౌండేషన్ ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని బలరాం సోదరుడు జగన్ నాయక్ ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థినిలను ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీ నక్షత్రలో ఉచిత వైద్య శిబిర వారోత్సవం : కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్





**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ నక్షత్ర హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని కిడ్నీవ్యాధి సంబంధిత ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ హరిచందన్ తెలిపారు. సోమవారం శ్రీ నక్షత్ర ఆసుపత్రిలో కొనసాగిస్తున్న ఉచిత వైద్య శిబిరం గురించి సూర్య దిన పత్రిక ప్రతినిధితో మాట్లాడారు. తమ ఆసుపత్రిలో,యూరాలజీతో పాటు గైనకాలజీ వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీ వరకు ఓపి ఫీజు లేకుండానే షుగర్,కిడ్నీ, రక్తహీనత పరీక్షలు ఉచితంగా చేసి మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నామన్నారు. రోజువారీగా 20 మంది పైగా రోగులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని సేవలు పొందుతున్నారని తెలిపారు. సీజనల్ వ్యాధులు, పౌష్టికాహార లోపం, పని ఒత్తిడి మొదలైన కారణాలతో వివిధ జబ్బుల బారిన పడుతుంటారని, వైద్యులను సంప్రదించి ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ తీసుకోవాలనే ఆలోచనతో ఉచిత వైద్య శిభిర వారోత్సవాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలకు సంబంధించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జియంఅర్



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అడవి అజిలాపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. అనంతరం. సందర్భంగా పోతురాజు విగ్రహం, కోట మైసమ్మ విగ్రహం, తంగేళ్ల మైసమ్మ విగ్రహల ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.విగ్రహాలక్కు ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో. మదనాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ కి,మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ బొడ్రాయి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వెంట రాజు గౌడ్, చందు గౌడ్, గోపాల్, బక్క రాములు వెంకటేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించిన ఐజ యువకుడు సంజీవ




**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణానికి చెందిన బుక్కు దేవరాజు కుమారుడు ఎస్ సంజీవ స్టేట్ లెవెల్ బాక్సింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. 68వ ఎస్‌జిఎఫ్ఐ లో భాగంగా సిల్వర్ మెడల్ సాధించిన సంజీవ పట్ల వారి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ లెవెల్ బాక్సింగ్ పోర్ట్ లో ఇప్పటికే అనేక మెడల్స్ సాధించిన సంజీవ పట్ల గ్రామ ప్రజలు , కౌన్సిలర్స్ మిత్రులు సంజీవను అభినందిస్తూ ఇలాంటి విజయాలు ఎన్నో అందుకోవాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కాలనీ ప్రజలు మాట్లాడుతూ పిల్లలను చదువులో మాత్రమే కాక ఇలా ప్రతి విషయంలో వారిని ప్రతిభను గమనించి వారి మీ ప్రోత్సహించి వారికి ఉన్నత అవకాశాలు కల్పించాలని ప్రతి తల్లిదండ్రులు ఆ దిశగా ఆలోచన చేయాలని కోరారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలలో సత్తా చాటిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జడ్చర్ల చంద్ర ఫంక్షన్ హాల్ లో చీఫ్ ఆర్గనైజర్ ఇలియాస్ బిన్ సిద్ధికి, మహ్మద్ గౌస్, జాకీర్ హుస్సేన్ నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో నారాయణపేటకు చెందిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్ తో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కటాస్ మరియు స్పైరింగ్ విభాగాలలో మంచి ప్రతిభ కనబరిచి సత్తా చాటి పథకాలు సాధించారు. ఆదిత్య,ప్రశస్త లకు బంగారు పతకాలు ప్రణవి, సునందిత, ఆర్యన్, ఆరాధ్య,శ్రీ వర్షిని,జయతీర్థ లకు వెండి పతకాలు మరియు కృష్ణ, మనోహర్ లకు కాంస్య పతకాలు సాధించినట్టు అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు కోచ్ అశోక్ , అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ ,సీనియర్ కరాటే మాస్టర్స్ శంకర్ నాయక్, తాజుద్దీన్, అబ్దుల్ నబి, శ్రీనివాసులు, శ్రీనివాస చారి, శివ కుమార్ యాదవ్ తదితరులు పథకాలు మరియు సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు.

## తెలంగాణ జూనియర్ బాలికల ఖో ఖో జట్టు కోచ్‌గా బి.రుప నియామకం



**మక్తల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కర్ని గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనిచేస్తున్న పిడి బి.రూప తెలంగాణ జూనియర్ బాలికల ఖో ఖో జట్టు కోచ్‌గా బి. రూప నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ద్వారా ఆదేశాలు అందినట్లు పిడి బి.రూప తెలిపారు. ఈనెల 26 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ మీరట్ లో జరుగు జాతీయ స్థాయి జూనియర్స్ ఖో ఖో జట్టు కోచ్ గా బి.రూప ఎంపికై నందులకు పాఠశాల జిహెచ్ వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

## చెరుకుకు మద్దతు ధర ప్రకటించి ఇవ్వాలి

### - తెలంగాణ చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్. గోపి



**అమరచింత, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాలో చెరుకు రైతులు పండించిన చెరుకు పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులకు ఇవ్వాలని తెలంగాణ చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిఎస్ గోపి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి. జబ్బార్ లు సోమవారం కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ మురళి, ఏజీఎం పాండురంగారావు లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిఎస్ గోపి మాట్లాడుతూ రైతులు పండించిన చెరుకుకు 4 వేల రూపాయల టన్నుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు చెరుకు ఫ్యాక్టరీ కి సరఫరా చేసిన వెంటనే 14 రోజులలో రైతుల ఖాతాలలో డబ్బులను జమ చేయాలని కోరారు. మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ తో రైతులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు రైతుల సమస్యల పరిష్కారంకై చెరుకు రైతు సంఘాల తో జాయింట్ మీటింగు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అలరించిన భగవద్గీత కంఠస్థ పోటీలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని శిరిడి సత్యసాయి మందిరంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలను శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించి భగవద్గీత కంఠస్థ పోటీలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు, మలయాళ స్వామి భగవద్గీత భక్తమండలి సభ్యులు కొలిమి రాములు హాజరై మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి పూజనీయ గ్రంథము భగవద్గీత అని, విద్యార్థులు చిన్ననాటి నుండే భగవద్గీత శ్లోకాలను పఠించడం వలన వారిలో ఏకాగ్రత,జ్ఞాపకశక్తి, నైతిక విలువలు, ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ విద్యార్థులలో పెంపొందుతాయని అన్నారు. చిన్ననాటి బాలలు భగవద్గీత శ్లోకాలు పఠించడం పూర్వజన్మ సుకృతమని, మహాభాగ్యమని,అన్నారు. అనంతరం ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు ఆలపించి చక్కటి ప్రతిభను కనబరిచినారు.భగవద్గీత కంఠస్థ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు: శిశు స్థాయిలో హర్షవర్ధన్ రెండవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిరం ప్రథమ స్థాయిలో, ఆశ్రిత యూకేజీ దయానంద విద్యా మందిర్ ద్వితీయ స్థాయిలో, రోషిని ఒకటవ తరగతి శ్రీ సరస్వతీ శిశు మందిర్ తృతీయ స్థాయిలో, ప్రాథమిక స్థాయి విభాగంలో నవిత ఐదవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రథమ స్థాయిలో, శరణ్య ఐదవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ద్వితీయ స్థాయిలో, మైత్రి ఐదవ తరగతి దయానంద విద్యా మందిర్ తృతీయ స్థాయిలో, మాధ్యమిక స్థాయి విభాగంలో డి భార్గవి ఏడవ తరగతి శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రథమ స్థాయిలో, జైష్మీ ఏడో తరగతి సాయి జ్యోతి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, రజిత ఏడవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్వాట్ తృతీయ స్థాయిలో, ఉన్నత స్థాయి విభాగంలో మహాలక్ష్మి ఎనిమిదవ తరగతి దయానంద విద్యా మందిర్ ప్రథమ స్థానంలో, యు.మల్లేష్ సాగర్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానంలో, కే. హాసిని ఎనిమిదవ తరగతి దయానంద విద్యా మందిర్ తృతీయ స్థానంలో, కళాశాల స్థాయి విభాగంలో హరికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ స్థానంలో, శివ లీల అంబేద్కర్ పారామెడికల్ కళాశాల ద్వితీయ స్థానంలో గెలుపొందినారు. గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 1న పాలమూరు జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి.భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పట్టణ కార్యదర్శి మల్లికార్జున్ రావు, భజరంగదళ్ ప్రఖండ ప్రముఖ పసుపుల భీమేష్, బి.రాహుల్,మూర్తి, వి. నాగరాజ్, అక్షయ్,నరేష్ కుమార్, నవీన్,న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందూలాల్, రమేష్ రావు, కాలేశ్వర్, రవీందర్ రెడ్డి, శివారెడ్డి,రమేష్, కొలిమి రాములు, నాగప్ప, శివకుమార్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాహిత్యం కళలతోనే సమాజ చైతన్యం : ఎం ఈ ఓ ఆర్.అశోక్ కుమార్




**అలంపూర్ మేజర్ న్యూస్ :** సమాజ చైతన్యానికి సాహిత్యం కలలు ఎంతో ఉపయోగ పడతాయని మండల విద్యాధికారి ఆర్ అశోక్ కుమార్ తెలిపారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలోత్సవం పిల్లల పండగ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పాటల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు 35 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సమాజంలో పాట శక్తివంతమైనదని, ఏ కార్యక్రమాలు నిర్వహించిన ఆటపాటలతోనే మిళితమై ఉంటాయని తెలిపారు. బాల్యంలోనే విద్యార్థులు వాళ్ళ అభిరుచులను బట్టి ఆయా రంగాల్లో ప్రతిభను ప్రదర్శించేందుకు ఇలాంటి వేదికలను ఉపయోగించుకోవాలన్నారు. సాహిత్యం, సాంస్కృతిక రంగాలలో విద్యార్థులు అవగాహన పెంచుకొని అందులో కూడా రాణించాలన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమం మండలంలోని విద్యార్థులను ఆలోచింపజేసే విధంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎం జఫరుల్లా, ఉపాధ్యాయులు రాజారెడ్డి, మహబూబ్ బాషా, అనీఫ్ అహ్మద్, సుందరాజు, అరుణకుమారి, శోభారాణి, కృష్ణవేణి, లక్ష్మీదేవి, పార్వతమ్మ,సెబ్ నూర్, స్వప్న, సరిత, బలగం నాగరాజు ,లక్ష్మి కాంత్, సోమన్న, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శి అలీ అక్బర్,ఆశన్న,కళాకారులు నరసింహ,సురేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - కొల్లాపూర్‌లో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

### - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని వెలగొండ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన వరి కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి ఏపీఎం మద్దిలేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఎన్నికల ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకొచ్చి మహిళలను ఆర్థిక అభివృద్ధి చెందటానికి సీఎం కృషి చేస్తున్నారన్నారు. రైతులకు 500 రూపాయలను బోనస్ ఇస్తున్నామన్నారు. ఈనెల 28వ తేదీన కొల్లాపూర్ లో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మొట్టమొదటిసారిగా కొల్లాపూర్ కి వస్తున్నందుకు ఆయనకు నియోజకవర్గ ప్రజలు భారీగా స్వాగతం పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ , బీచుపల్లి యాదవ్ , మండల నాయకులు కోటేశ్వర్ రెడ్డి, యూత్ నాయకులు తేజ రెడ్డి, బాలు నాయుడు, హరికిషన్ రెడ్డి వెలగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాదేవ గౌడ్, నాగరాజు పుల్లయ్య శెట్టి వెంకటకృష్ణ రెడ్డి , పసుల నాగరాజు, ఆంజనేయులు , అశోక్ నాయుడు మహిళా సంఘం అధ్యక్షులు అరుణ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పేడ్ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలి: రాజేంద్రప్రసాద్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో సోమవారం ఆయిల్ పేడ్ కు సంబంధించిన స్థలాన్ని మండల కేంద్రంలో వెంకటాపూర్ రోడ్ కి పక్కన కబ్జా కు గురి కాకుండా ప్రజా అవసరాలకు వినియోగించాలని రాష్ట్ర ఆయిల్ పేడ్ కమిషనర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్ కోరడం జరిగింది. కమిషనర్ యాస్మిన్ భాష విజ్ఞప్తి మేరకు విచారణకు ఆదేశించి ఆయిల్ పేడ్ అధికారులను స్థలపరిశీలినకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్. మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆయిల్ ఫీల్డ్ అధికారి వెంకటేశ్వర్లు. సింగిల్ విండ్ చైర్మన్ బి. జగన్నాథం నాయుడు, ఆనంద రెడ్డి, ఆర్ ఐ రాధాకృష్ణ, విష్ణు, రామచంద్రి, శ్రీనివాసులు, రామరాజు,మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి..
## అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జడ్పీ సీఈఓ యాదయ్యతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 42 ఫిర్యాదులు వచ్చినట్లు ?అదనపు కలెక్టర్ ?తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి
## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 7 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు.ఒక ఫిర్యాదు ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి, 2 ఫిర్యాదులు డబ్బులకు సంబంధించినవి కాగా, మిగితా 04 ఫిర్యాదులు భూములకు సంబంధించి రావడం జరిగిందన్నారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరిం చుకోవాలని లేదా సామర స్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించు కోవాలని, ఏలాంటి ఆవే శాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరిం చాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతు న్నాయనీ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి
## ట్రైనీ కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ట్రైని కలెక్టర్ గారిమా నరుల అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ట్రైని కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ట్రైని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. రాంచందర్, కలెక్టరేట్ ఎ. ఓ.వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి మూడు దరఖాస్తులు




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండలం కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి కార్యక్రమానికి నిన్న మూడు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కోడెదూడల బహిరంగ వేలం
## రూ .1.68 లక్షల ఆదాయం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు స్వామివారికి కానుకల రూపేనా కూడెదూడలను సమర్పించడం ఆనవాయితీ, ఇలా భక్తులు సమర్పించిన కోడెదూడలను సోమవారం ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించగా ఈ వేలం ద్వారా ఒక లక్ష 68 వేల రూపాయలు ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి సభ్యులు కమలాకర్ ,ఉంద్యాల శేఖర్, మాజీ దేవస్థాన చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పై సమావేశం

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సప్లమెంటరీ ఓటరు జాబితా పై మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు.మండలంలోని వివిధ పార్టీలకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సప్లమెంటరీ ఓటర్ జాబితా పై సలహాలు, సూచనలను అందించాలని ఆయన కోరారు.ఈ సమావేశానికి అఖిలపక్ష నేతలు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## కేజీబీవీ ఉద్యోగులకు కనీస వేతన అమలు చేయాలి
## - టీఎస్ యుటిఎఫ్



**పాలమూరు మేజర్ న్యూస్:** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కె.జి.బి.వి.) పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలలు (యు.ఆర్.ఎస్) మరియు సర్వ శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్నగర్ రూరల్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. కేజీబీవీ ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం దశాలవారి పోరాటం లో పాల్గొనాలని, చలో అసెంబ్లీ కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్య,కేజీబీవీ ఎస్ఓ సువర్ణ, ఉపాధ్యాయులు ప్రమీల, నిరంజనమ్మ, జహేదా బేగం, మల్లిక, విజయలక్ష్మి, భార్గవి పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న రాచాల యుగంధర్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండలం లోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామిని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ద ర్శిం చ ు క ు న్నా ర ు. సోమవారం దర్శనానికి వచ్చిన రాచాలకు ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి స్వాగతం పలకగా ఆలయ పూజరులు ప్రత్యేక పూజలు చేసి శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కురుమూర్తి స్వామి ఆలయానికి తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారన్నారు. ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే దృడ సంకల్పంతో ఉన్నారని, భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే రూ.110 కోట్లతో ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి శంకుస్థాపన కూడా చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబా, శివశంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండల పరిధిలోని తీగలపల్లి గ్రామపంచాయతీనీ క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వచ్చిన కేంద్ర సర్వీసుల అధికారులు బృందం నిన్న సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించి పరిశీలించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఏఎస్ఐ జనార్ధన్,తీగలపల్లి పంచాయతీ కార్యదర్శి నరేందర్,నేతికొప్పుల ఆశన్న తదితరులు ఉన్నారు.

## ఎస్సై దాడి పై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు




**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్సై ఆర్ శేఖర్ ఆదివారం శ్రీ కురుమూర్తి స్వామి జాతరలో పర్దిపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు చాకలి రాములు పై కారణంగా దాడి చేయడంపై సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ జానకి కి ఫిర్యాదు చేశారు.ఆదివారం రోజు శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకునేందుకుగాను మా గ్రామానికి చెందిన గోపాల్ తో కలిసి స్కూటీపై జాతరకి వెళ్లి రోడ్డు ప్రక్కన స్కూటీ నిలిపి స్వామివారి దర్శనానికి వెళ్ళాము .సుమారు మధ్యాహ్నం సమయంలో స్కూటీ వద్దకు రాగా ట్రాఫిక్ ఉండడంతో స్థానిక ఎస్సై అకారణంగా కంటిపై ,కడుపుపై పిడిగుద్దులుతో దాడి చేశాడు.స్కూటీ తీసుకెళ్తానని చెబుతున్నా కూడా లాటి తో వీపుపై విచక్షణ రహితంగా దాడి చేశారని ఎంత వేడుకున్న వినిపించుకోలేదని బాధితుడు రాములు తెలిపారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసుకుని అక్కడి వైద్య సిబ్బంది సలహా మేరకు జిల్లా ఆస్పత్రికి వెళ్ళాము. నాకు గతంలో గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేసుకున్నాను.ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూపర్డెంట్ పేరిట ఎస్సై పై కేసును వాపస్ తీసుకోవాలని లేకుంటే రాంగ్ రూట్లో వచ్చావని నీపై కేసు పెడతానని మొబైల్ ఫోన్ ద్వారా బెదిరించారని ఫోన్ నెంబర్ ను కూడా ఫిర్యాదులు లో పేర్కొన్నామని బాధితుడు రాములు తెలిపారు.అకారణంగా దాడి చేసిన ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు బిజెపి నేతలు తెలిపారు.వీరి వెంట బిజెపి నేతలు కురువ రమేష్, నరేష్ కుమార్ ,రుతుకుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పోలికే పహాడ్ గ్రామానికి చెందిన గువ్వల బాలమ్మ (60) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అశోక్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేమాన్ వెంకటస్వామి ఉపాధ్యక్షులు ఏదుట్ల రవి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ణాకర్ ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు అబ్దుల్లా బుచ్చయ్య చెన్నయ్య కురుమూర్తి జంపయ్య నాగరాజు రాజయ్య తదితరులున్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నేడు 11కేవీ కానుకుర్తి లైన్ మరమ్మత్తుల కారణంగా కానుకుర్తి , ఉల్లిగుండం గ్రామాలకు ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 2 గం. లవరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దామరగిద్ద ఏ ఈ అనిల్ తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఐజ అఖిలపక్ష కమిటీ నాయకులు




**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కి మరియు ఆరోగ్యశాఖ డిఎం అండ్ హెచ్ఓకి వివిధ సమస్యల మీద వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఐజ ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన మందులు లేవని కరెంటు సరిగా లేదని అలాగే హాస్పటల్లో శుభ్రత పరిశుభ్రత పూర్తిగా లోపించిందని కనీసం రోగులకు నీటి వసతి కూడా కల్పించలేని పరిస్థితుల్లో ఉందని తెలిపారు. ఐజ కొత్త బస్టాండులో ప్రయాణికులకు నీటి వసతి లేదని ప్రయాణం ప్రాంగణమంతా సిసి రోడ్లు వేయాలని ఇంకా చాలా గ్రామాలకు పల్లెవెలుగు బస్సులు లేవని వాటిని పునరుద్ధరించాలని అఖిలపక్ష కమిటీ నాయకులు అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చాకలి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దండోరా ఆంజనేయులు, హనుమంతు, కుర్వ పల్లయ్య, మధుసూదన్ గౌడ్, జయన్న, మాల మల్లిఖార్జున్, స్వామీదాస్, ముని తదితర నాయకులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వృద్ధుడు మృతి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గంగారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మహాదేవుని పేట గ్రామానికి చెందిన సత్తయ్య 60 అనే వృద్ధుడు మృతి చెందాడు గత మూడు రోజులుగా సత్తయ్య కనబడకపోవడంతో కుటుంబ సభ్యులు అక్కడ ఇక్కడ వెతకడం ప్రారంభించారని గంగారం గ్రామంలోని పెద్ద చెరువు సమీపంలో కొందరు వ్యక్తులు సత్తయ్య శవాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు వెంటనే అక్కడికి చేరుకున్న పోలీస్ సిబ్బంది శవాన్ని బయటకు తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు మృతికి దళ కారణాలు తెలియాల్సి ఉంది.

# అనుమానస్పదంగా వ్యక్తం మృతి




**బిజినపల్లి మేజర్ న్యూస్:** అనుమానాస్పదంగా కే ఎల్ ఐ కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సాయిని పల్లి గ్రామంలో చోటుచేసుకుంది ఇందుకు సంబంధించి వివరాలు తోడుకుర్తి గ్రామానికి చెందిన జగదీష్ 40 అనే వ్యక్తి ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నారు ఆదివారం సెలవు దినం కావడంతో తన సొంత గ్రామం తూడుకుర్తి గ్రామంలోని కేఎల్ఐ కాల్వ సమీపంలో తన వ్యవసాయ పొలంలో మోటారు ఆఫ్ చేసి వస్తానని కుటుంబ సభ్యులకు తెలిపి పొలం దగ్గరికి వెళ్ళాడని సోమవారం మధ్యాహ్నం బిజినపల్లి మండల పరిధిలోని సాయినపల్లి కేఎల్ఐ కాల్వ లో శవమై కనబడ్డాడు గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏఎస్ఐ ఎంపీడీవో సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## చికిత్స పొందుతూ మహిళా మృతి - కేసు నమోదు ఎస్ఐ బి నరేష్

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** చికిత్స పొందుతూ మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం బల్మూరు మండల కేంద్రానికి చెందిన పుట్ట మల్లమ్మ(26) గత కొంతకాలంగా మతిస్థిమితం లేకపోవడంతో తల్లి గారి గ్రామమైన తెలకపల్లి మండలంలోని రాకొండ గ్రామానికి నెల రోజుల క్రితం వచ్చి ఉంటున్నదని ఈనెల 23న రాత్రి అన్నం తిన్న తర్వాత వ్యవసాయ పొలానికి వెళ్లి క్రిమిసంహారకమందు సేవించి అపస్మారక స్థితికి పోగా గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు చికిత్స నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తీసుకురాగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. మృతురాలి తల్లి చాపల వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## జూపల్లి పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందజేత : వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్ రావు





**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లి పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి బాస్కర్ రావు అన్నారు. జూపల్లి గ్రామానికి చెందిన వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి బాస్కర్ రావు సోమవారం జూపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు తన సొంత ఖర్చులతో మిని వాటర్ ఫిల్టర్ ప్లాంటు అందజేసి ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నెల కొన్న సమస్యలపై తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. అనంతరం జూపల్లి భాస్కర్ రావు ను ఉపాధ్యాయులు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఝాన్సీరాణి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు, నాయకులు కమలాకర్ రావు, బాల్ రాజ్, సలీం, సీరాజ్, కొండల్, మల్లేష్, మహేష్, కృష్ణ భగవాన్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

### లోక్ మంతన్ భాగ్యనగర్ లో అమరచింత చేనేత కార్మికులు



**అమరచింత, మేజర్ న్యూస్:** హైదరాబాదులోని శిల్పారామంలో వైవిద్య భరితమైన కళా ప్రదర్శనలతో గత నాలుగు రోజులపాటు జరిగిన లోక్ మంతన్ భాగ్యనగరులో అమరచింత చేనేత కార్మికులు చేనేత మగ్గం వేసి ప్రదర్శించారు. లోక్ మంతన్ కార్యక్రమంలో అమరచింతకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మహంకాళి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేనేత మగ్గాన్నివేసి ప్రదర్శించారు. దేశంలోని సాంస్కృతిక కళలు చేతి వృత్తి ప్రాముఖ్యత కలిగిన లోక్ మంతన్ కార్యక్రమంలో 12 దేశాల అధినేతలు పాల్గొన్నారని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్ తెలిపారు. చేనేత కార్మికుల కళా నైపుణ్యాన్ని చేనేత మగ్గం పై తయారుచేసిన పట్టు వస్త్రాలను సందర్శకులకు చూపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. చేనేత కార్మికులు దేవరకొండ లచ్చన్న, తిరుమల రఘు, జన్ను నారాయణ, సాయికుమార్, రవితేజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అలంపూర్ టిఆర్ఎస్ నాయకుల దౌర్జన్యం



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మండల పరిధిలోగల ఆయా గ్రామాలలో కొంతమంది టిఆర్ఎస్ నాయకులు ఆర్డీఎస్ అధికారులపై దౌర్జన్యం చేస్తూ తమ ప్రతాపాన్ని అధికారులపై చూపిస్తున్నారని అధికారులు ఆరోపిస్తున్నారు. బుక్కాపురం గ్రామానికి చెందిన సెక్షన్ ఆఫీసర్‌కు సంబంధించిన ఏ ఈ పై బుక్కాపురం గ్రామానికి చెందిన కొంతమంది టిఆర్ఎస్ నాయకులు దౌర్జన్యం చేస్తూ అతనిపై లేనిపోని ఆరోపణలు చేసి ఆర్డీఎస్ అధికారిపై నిర్లక్ష్య ధోరణి వహిస్తూ శివారు నందు సర్వే నంబర్ 25 ఆర్డీఎస్%ణ/40ాణ%/2కు సంబంధించిన పంట కాలువకు వాటిని దారి మళ్లించడం వలన కొందరి రైతుల పంట పొలాలలోకి నీళ్లు పోవడం వలన పంటలు దెబ్బ తినడం జరిగింది అట్టి విషయం పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఏఈని బుక్కాపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి నరేందర్ రెడ్డి దౌర్జన్మంగా సదరు ఏఈ ని భయభ్రాంతులకు గురి గురిచేసి వారిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లడం జరిగింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పై కేసు నమోదు



**గండీడ్ మేజర్ న్యూస్:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం తెల్లవారుజామున రంగారెడ్డి పల్లి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని రెండు ట్రాక్టర్లను పట్టుకుని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### నేడు జిల్లా కేంద్రంలో జరుగు నిరసన ర్యాలీని జయప్రదం చేయండి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రేపు జరుగు నిరసన ర్యాలీని సభను జయప్రద చేయాలని కోరుతూ దామర గిద్ద మండల కేంద్రం లో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ,ఇవ్వాలని రైతు రుణమాఫీ, చేయాలని పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని ,ఉపాధి కూలీలకు కనీస కూలి రూ 600/లు పెంచి, ఒక కుటుంబానికి 200ల పనిదినాలు కల్పించాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం 26000/లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి జోషి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివకుమార్, నాయకులు వెంకటప్ప, సిద్దిలింగప్ప, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ధీమా ఆరోగ్య యోజన బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** డెబ్బై ఏళ్లు దాటిన ప్రతి వృద్ధులకు ఆరోగ్య యోజన కల్పించడం ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్కసారి ఆస్పత్రి పాలైతే కూడబెట్టకున్న ఆస్తులు కరిగిపోయే పరిస్థితి ఉందన్నారు. దానిని గుర్తించి ప్రధాని నరేంద్ర మోడీ 70 ఏళ్లు నిండిన ప్రతి వృద్ధులకు ఎలాంటి షరతులు లేకుండా 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్యం అందించేందుకు పి ఎం జన ఆరోగ్య యోజన పథకం ప్రారంభించారని అన్నారు. ఈ పథకం కింద అన్ని రకాల వ్యాధులకు 30 వేల ఆస్పత్రుల్లో వైద్యం లభిస్తుందని తెలిపారు. ఈ వైద్యం పొందేందుకు 70 ఏళు నిండిన వృద్ధ లందరూ అర్హులేనని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి వృద్దులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఇథనల్ కంపెనీ నిర్మాణమును ఆపాలని మాజీ ఎమ్మెల్యే డా. ఎస్ఏ సంపత్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు



**ఐజ మేజర్ న్యూస్ :** అల్లంపూర్ నియోజకవర్గం పెద్దధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీ నిర్మాణమును ఆపాలని గత కొన్ని నెలల నుండి నిరంతర పోరాటం చేస్తున్న గ్రామస్తులు సమీప గ్రామాల ప్రజలు రైతులు అల్లపూర్ నియోజకవర్గంలోని అందరి లీడర్లకు వినతి పత్రాలు సమర్పించారు సంపత్ కుమార్ కు సోమవారం రోజు ఈతనల్ కంపెనీ నిర్మాణం ఆపాలని ఆ కంపెనీ నిర్మాణం చేపడితే వచ్చే అనర్థాల గురించి జరిగే నష్టాల గురించి వారి బాధల గురించి లిఖితపూర్వకంగా ఒక లెటర్ ను అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ కంపెనీ అయినా వదిలిపెట్టేది లేదనీ కంపెనీ యొక్క పూర్వపరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ధన్వాడ ఇత్తనాలు కంపెనీ నిర్మాణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించినా సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్ పరిశీలించరు. పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయల గురించి ఉపాధ్యాయుల ను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థుల కు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నం భోజనం కు ఉపయోగించే వంట సామాగ్రి, ఆహార ధన్యాలను, కూరగాయలను పరిశీలించి నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థుల కు పౌష్టిక కరమైన భోజనం అందిచాలని చెప్పి, అక్కడే విద్యార్థులతో పాటు మధ్యాహ్నం భోజనంను భూజించారు. ఆహార విషయంలో ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయండని విద్యార్థులకు చెప్పారు. ఆయనతో పాటు రజక సంఘం అధ్యక్షులు చిట్టి రాజుల మల్లేష్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
26 నవంబరు 2024

## ప్రజావాణికి 43 ఫిర్యాదులు

### - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (43 ) ఫిర్యాదులు జిల్లాలోని వివి ధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవనంపై నుండి కింద పడి యువకుడి దుర్మరణం



**దామరగిద్ద క్రైమ్ న్యూస్ :** మండల కేంద్రంలోని కానుకుర్తి గ్రామానికి చెందిన మ్యాథరి నర్సిములు తండ్రి ఎల్లప్ప వయస్సు 34 సంవత్సరాలు. బతుకుదెరువు కోసం ఇంటిని వదిలి హైదరాబాదులో భవన నిర్మాణం పరంచ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ప్రమాదవశాత్తు పరంచ కర్రలు విరిగి కింద పడి చనిపోవడం జరిగింది ఈయనకు భార్య ఇద్దరు పిల్లలు తల్లి ఉన్నది. భూమి లేని కడు బీద కుటుంబం కావున ప్రభుత్వం వీరిని గుర్తించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జోషి కోరారు.

## దేవరకద్రలో ఆద్య ఐ క్లినిక్‌ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక భవిత కాలేజ్ ఎదురుగా ఆధ్యా క్లినిక్, ఆప్టికల్స్ ను సోమవారం నడు దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధ్యా క్లినిక్ ఆప్టికల్స్, ఆప్తమిక్ కన్సల్టెన్సీ ప్రవీణ్ కుమార్, దేవరకద్ర ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా. సన్మానించారు. సత్కరించారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫరూక్ అలీ, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల విద్యుత్ ఏఈ గా పదవి బాధ్యతలు తీసుకున ఏఈ భగవంతయ్య



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలం విద్యుత్ మండల ఏఈగా సోమవారం నాడు భగవంతుయ్య పదవి బాధ్యతలను తీసుకున్నారు. పరిగి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అనంతరం మండలంలోని వివిధ గ్రామాల అన్ని రైతులకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని ఆయన కొనియాడారు. ఎవరికి ఇలాంటి సమస్యలు వచ్చిన అందుబాటులో ఉండి చూసుకుంటానని వారు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి - ప్రజావాణిలో 80 ఆర్జీలు



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోమవారం ప్రజావాణి లో 80 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఆయా దరఖాస్తుల పై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి అయినందున పూర్తిచేసిన డేటా ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ నెల 30 వ తేదీ లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే లో వివరాలు నమోదు చేసుకోని వారు ఉంటే పంచాయతీ కార్యదర్శులు,వార్డ్ అధికారుల ద్వారా మాప్ అఫ్ రౌండ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పులు జరుగకుండా ఎన్యుమరెటరు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్‌లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. రేపు పంచాయతీ రాజ్%ఁ% గ్రామీనాభివృద్ధి శాఖ ద్వారా అన్ని జి.పి.లలో నేడు మంగళవారం ప్రజా విజయోత్సవాలు నిర్వహించి ఈ.జి.ఎస్ పనులు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులను సంప్రదించి వారి ఈ.జి.ఎస్ పనులు ప్రారంభించాలని సూచించారు. ఇక ఈ నెల 28 నుండి 30 వరకు మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం ఆ మిస్తా పూర్ లో రైతు సదస్సు నిర్వహణ,30 న భారీ సభ నిర్వహణ, ఈ సభ లో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు.. ఇందుకు సంబంధించి వ్యవసాయ శాఖ,అనుబంధ శాఖల చే 150 పై బడి స్టాల్ లు ఏర్పాటు చేసి ఆధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం,యంత్రాలు ప్రదర్శనలు, లైవ్ డెమో లు నిర్వహిస్తారని అన్నారు. స్టాల్ ఇన్చార్జి డి.ఎఫ్. ఓ ఉంటారని,డి.ఆర్. ఓ సమన్వయ అధికారి గా వ్యవహరిస్తారని,అదనపు కలెక్టర్ లు పర్యవేక్షణా చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు, జడ్పీ సీఈవో వెంకట రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని సత్యసాయి మందిరంలో నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పి ఈ టి బి. గోపాలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తహసిల్దార్ సతీష్ హజరారయ్యారు. అనంతరం పిఈటి లు బి. దామోదర్, రమేష్ కుమార్, భాగ్యలక్ష్మి, శ్రీలత, మంజుల, తిరుపతమ్మ, గోపాలమును శాలువా మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించి వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... క్రీడారంగానికి విశ్రాంత పీఈటి బి.గోపాలం చేస్తున్న సేవ చాలా విలువైనదని ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. పీఈటీలు క్రీడలకు మీరు చేస్తున్న సేవ వెలకట్టలేనిదని, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలకు పంపియాలని క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని తహసిల్దార్ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత పీఈటిపి గోపాలం మాట్లాడుతూ భారతీయ వ్యాయామ విద్య పితామహుడు హరి క్రో బక్ జయంతిని పురస్కరించుకొని భారతదేశమంతట వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరుపుకొని పీఈటీలను సన్మానిస్తారు. భారతదేశంలో 1962 నవంబర్ 25 న ప్రతి సంవత్సరము వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి లు తదితరులు పాల్గొన్నారు.

## సిగరెట్ పాన్ గుట్కా వల్ల దుష్పరిణామాలు అంశంపై విద్యార్థులకు అవగాహన



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గగ్గలపల్లి ఆవరణలో టొబాకో(పొగాకు) ఉత్పత్తులైన సిగరెట్లు పాన్ గుట్కా మొదలగునవి ఉపయోగించడం వల్ల దుష్పరిణామాలు అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని హెచ్ ఎం నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పొగాకు వాడడం వల్ల 200 రకాల రసాయనకాలు మానవ శరీరం పైన దుష్పరిణామాలు ఏర్పడి కుటుంబాలు, సమాజం చెడు దారి పడుతుందని వీటివల్ల రోగాలు వచ్చి నోరు,పంటి, గొంతు, ఊపిరి తిత్తులు, రక్తపు క్యాన్సర్ వ్యాధి సోకుతుందని చెడు అలవాట్లకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుం టున్నారని. ఇలాంటి అలవాట్ల వలన విద్యార్థులు యువత చెడిపోతున్నారని తెలియజేయడం జరిగిందని ప్రభుత్వంచే నిషేధించబడిన టొబాకో ఉత్పత్తు లను ఉపయోగించడం వల్ల చదువు పట్ల శ్రద్ధ చూపకపోయే అవకాశం ఉందని అన్నారు. నిషేధిత పదార్థాలను ఉపయోగించుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు అవ గాహన కల్పించామన్నారు. అలాగే పాఠశాలకు 100 మీటర్ల దూరంలో నిషేధిత ప్రాంతంగా పరిగణిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూపారాణి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, దేవరాజు, శేఖర్%ఁ% సంధ్య, జ్యోతి హెల్త్ సూపర్వైజర్, వనజ %ూచీవీ% రమాదేవి ఆశ వర్కర్ పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాలను సందర్శించిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలు, కళాశాలలను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వంటగదులను, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే పలు పాఠశాలల్లో అన్నంలో పురుగులు వచ్చిన సంఘటనలు జరిగాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో అన్ని వర్గాల విద్యార్థులకు విద్యతో పాటు అధునాతనమైన వసతులు లభ్యమవుతాయని అన్నారు. హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను కూడా పెంచడం జరిగింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న విద్యా వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. గురుకులాలను సందర్శించిన వారిలో కాంగ్రెస్ మైనార్టీ విభాగం అసెంబ్లీ కోఆర్డినేటర్ షా ఫైసల్, చైర్మన్ ఫకృద్దీన్ ఖురేషి, పట్టణ అధ్యక్షులు గులాం అహ్మద్ జహీర్, నాయకులు షేక్ ఫక్రు, మహ్మద్ అక్బర్, మహ్మద్ బాసిత్, మొయిజ్, మహ్మద్ ఫహీం ఖుర్షిద్ అలీ, అబ్రార్ హుస్సేన్ ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బి శాంతమ్మ కుటుంబ సభ్యులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను జిల్లా అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపురం టౌన్ అధ్యక్షుడు బి.కుమ్మరి గోవిందు చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు విష్ణు ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శటమోని రామచంద్రి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ వైస్ ప్రసిడెంట్ రామరాజు, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, పిల్లికండ్ల కుర్మయ్య,గ్యాలన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని సిసి కెమెరాలు నిద్ర వ్యవస్థలో నిఘా నేత్రాలు

## - బీసీ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు మహేందర్ నాయుడు



**మదనాపురం మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మరియు వివిధ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పనిచేయకపోవడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. లక్షలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను మరమ్మతు చేయలేకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దోపిడి దొంగతనాలు జరిగిన పట్టించకపో వడంతో మరి ఏ విధంగా వారిని గుర్తుపట్టాలని కోరుతున్నారు. మరి అదే విధంగా పోలీస్ శాఖ వాళ్ళు కూడా మరి ఇలాంటి సంఘటనలు జరగకుండా కెమెరాలు మరమ్మత్తు చేయాలని మదనాపురం మండల ప్రజలు కోరుతున్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల మన్నపురంను ధరూరు మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా మొదటిగా ఇప్పుడు ఉన్నటువంటి అత్యంత క్లిష్ట సమస్య మధ్యాహ్నం భోజన పథకం చాలా సమస్యగా మారింది కాబట్టి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం యొక్క అమలు తీరును పరిశీలించారు. బియ్యాన్ని వంట ఏజెన్సీ వారితో పక్కకు తీయించి వాటిలో పురుగులు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అలాగే వండిన తర్వాత కూడా వండిన అన్నాన్ని కూడా పరిశీలించారు. అలాగే ఎఫ్ ఎల్ ఎన్ మరియు పాఠశాల యొక్క రికార్డులను కూడా పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష, జరిమానా

## - పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి




**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురు వ్యక్తులకు వనపర్తి కోర్టు జైలు శిక్ష జరిమానా విధించడం జరిగిందని పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడపడంతో పాటు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మద్యం పెరిగి లకు ఆయన హెచ్చరించారు మండల పరిధిలోని అన్ని రహదారుల వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకు ప్రజా ప్రతినిధులు నాయకులు పోలీసులకు సహకరించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని ఎస్సై పిలుపునిచ్చారు. పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తకోట పట్టణానికి చెందిన గౌనికాడి చిన్న రాములు, వనపర్తి పట్టణానికి చెందిన మిట్ట విష్ణు. మరియు పెద్దమందడికి చెందిన కొండన్న వ్యక్తులను వనపర్తి లోని 1%జీఖీజవీ% కోర్టులో హాజరు పరచగా గౌనికాడి చిన్న రాములు, విట్ట నాగిరెడ్డి లకు ఒకరోజు జైలు శిక్ష, విష్ణు అనే వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించడమైనది కావున పెద్దమందడి పోలీస్ వారి హెచ్చరిక మద్యం సేవించి వాహనాలు నడపవద్దని నడిపిన వారికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

# నేడు వనపర్తి నియోజకవర్గంలో మంత్రి జూపల్లి పర్యటన

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

## - హాజరుకానున్న ఎంపీ మల్లు రవి.. రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ సృజన



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం లోని పెద్దమందడి. ఖిల్లా గణపురం మండలాల్లో మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించరున్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి. రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ సృజన తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నరని ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం మరియు అంగన్వాడి భవనశంకుస్థాపన చేయనున్నారు. 11 గంటలకు ఖిల్లా ఘణపురం మండలం దొంతికుంట తండాలో సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన 11:30 గంటలకు ఖిల్లా ఘనపురం మండలం రోడ్డుమీది తండాలో సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన మధ్యాహ్నం 12: 30 నిమిషాలకు రేవల్లి మండలం శానేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన 1:30 గంటలకు గోపాల్పేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ నూతన భవన ఏర్పాటుకు శంకుస్థాపన మధ్యాహ్నం 2: 00 గంటలకు జింకలబీడు తాండ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన మధ్యాహ్నం 2:30 గంటలకు గోపాల్పేట మండల కేంద్రంలో అంగనవాడి కేంద్రం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన 3 :20 గంటలకు వనపర్తి మండలం కందిరీగ తాండ లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన 4:00 గంటలకు పెబ్బేరు మండలం రామమ్మపేట గ్రామ నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన 4:30 గంటలకు శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు కావున ఇట్టి కార్యక్రమాలకు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## - మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్ , మండల విద్యాధికారి నిజాముద్దీన్





**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని భోజన నిర్వాహకులకు మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్, మండల విద్యాధికారి నిజాముద్దీన్ సూచించారు. సోమవారం ప్రత్యేక అధికారుల స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మండలంలోని కున్సీ, కృష్ణ, కుసుమూర్తి,ఆలంపల్లి, మారుతి నగర్ ప్రభుత్వ జడ్పీ, ప్రాథమిక పాఠశాలలను మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్, మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, ఎంఈఓ సమవేశమైన పాఠశాల బృందం, భోజన నిర్వాహకులతో మాట్లాడుతూ పాఠశాలలో ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం వేళలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలన్నారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకొని , మెనూ ప్రకారం తాజా కూరగాయలు, నాణ్యతగల బియ్యంతో, రుచికరమైన భోజనం వండాలన్నారు. గదుల్లో భద్రపరిచిన బియ్యాన్ని, ఆహార పదార్థాలు, కూరగాయల నాణ్యతలు పరిశీలించారు. వంటలు చేసేముందు భోజన నిర్వాహకులు పరిశుభ్రత పాటిస్తూ సరుకులను పరిశీలించి , స్వచ్ఛమైన వంట ఆహార పదార్థాలు వినియోగించి భోజనం రుచిగా వండి పౌష్టికరమైన ఆహారం విద్యార్థులకు పెట్టాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి భోజనానికి ముందు చేతులను శుభ్రం చేసుకున్నే విధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నాణ్యత గల మధ్యాహ్నం భోజనం అందించడంలో ఇటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులు అప్రమత్తం ఉండాలన్ని పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లు తావివ్వకుండా , లేనియెడల వారే తగు బాధ్యత వహించాల్సి వస్తుందని భోజన నిర్వాకులకు ,పాఠశాల బృందానికి మండల ప్రత్యేక అధికారి ఎంఈఓ హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు నరేందర్, రమేష్, ఖాసిం ఆలీ, నాగేష్, నర్సింహులు, అనిత, భారతి ,ఉషా ,పద్మాలత తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల కోసం 20వేల ఆర్థిక సహాయం : భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న పేదలకు చేయూతనిచ్చేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా నారాయణపేట బీసీ కాలనీకి చెందిన సల్ల మానిగప్ప–మాసమ్మ దంపతులు. గత కొంతకాలంగా మాసమ్మ మానసిక స్థితి బాగాలేదు. ఇటీవల మాసమ్మ ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. కాలిన గాయాలతో ఉన్న ఆమెను గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మాసమ్మకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాసమ్మది పేద కుటుంబం కావడంతో సహాయం చేయాలని కోరుతూ ఎస్సీ ఉపకులాల ఐక్య వేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు సల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డిని సంప్రదించారు. మాసమ్మ ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిని రాజ్ కుమార్ రెడ్డి తెలుసుకున్నారు. మాసమ్మకు మెరుగైన చికిత్స చేయించేందుకు గాను రూ.20వేల చెక్కును రాజ్ కుమార్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కటిక పేదరికంతో బాధపడుతున్న మాసమ్మ మానసిక స్థితి బాగాలేని కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తెలుసుకొని ఆమెకు మెరుగైన చికిత్స కోసం రూ.25 వేలను అందజేయడం జరిగిందని తెలిపారు. రాజ్ కుమార్ రెడ్డి సేవలు అభినందనలు: సల్ల వెంకటేష్ పేదలను ఆదుకునేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజకుమార్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్సీ ఉపకులాల ఐక్య వేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు సల్ల వెంకటేష్ కొనియాడారు. తమ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేదలకు చేయూతనిచ్చి ఆర్థికంగా ఆదుకున్నారని అన్నారు. మాసమ్మ మానసిక స్థితి, అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విషయాన్ని తెలియజేసిన వెంటనే మానవతా దృక్పథంతో మాసమ్మకు మెరుగైన వైద్యం కోసం రూ.20వేలను అందజేయడం సంతోషకరమని అన్నారు. రాజ్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవలు చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానిగప్ప, తిప్పన్న, బాలాజీ, సుదర్శన్ రెడ్డి, హన్మంతు, సంతోష్, శివరాజ్, రాజు, ముగ్గు గోవింద్, రవి, సిరిగిరి వెంకటేష్, సంతోష్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తికి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ మంజూరు పై హర్షం

## - జిల్లా దివ్యాంగుల హక్కుల వేదిక కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెగా రెడ్డికి ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తికు జిల్లాకు దివ్యాంగుల జాతీయ హక్కుల వేదిక కమిటీ (%చీూ=ఱ%) వనపర్తి జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ మంజూరు అయిందని అందుకు కృషిచేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి వనపర్తి జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు కృషిచేసి మంజూరు చేయించినందుకు దివ్యాంగుల జాతీయ వేదిక కమిటీ తరఫున సోమవారం సన్మానం చేయడం అదేవిదంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం డిసెంబర్ మూడో తారీఖున వేడుకకు హాజరుకావా లని దివ్యాంగుల అందరం కోరడం జరిగింది దీనికి గాని ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించారు ఇట్టి కార్యక్రమంలో దివ్యాంగులజాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభుస్వామి పట్టణ అధ్యక్షులు మధిర శ్రీశైలం ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి భాగ్యమ్మ మంగమ్మ చిన్నయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ
## - మరికల్ తాసిల్దార్ జమీల్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని తీలేరు పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయానికి హాజరై, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మరికల్ తాసిల్దార్ జమీల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం శుభ్రంగా తయారుచేసి అందించే విధంగా చూడాలని ప్రజల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సాధించాలని వారు కోరారు అదే విధంగా విద్యార్థులు అడిగి మధ్యాహ్న భోజనం ఎలా ఉందని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మనసెరిగి బోధన జరగాలి
## - కేజీబీవీ పాఠశాల కళాశాలల ఆకస్మిక తనిఖీ



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థుల మనసు తెలుసుకొని బోధన చేయాలని వారికి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాకుండా గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటగది స్టోర్ రూమ్ బియ్యం కూరగాయలు పండ్లు వాటిని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పరిశుభ్రతలలో పౌష్టికాహారం విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ కేజీబీవీ ఎస్ ఓ హసీనా బేగం, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తుంగలో చేప పిల్లలను వదిలిన అధికారులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** తుంగభద్ర నదిలో సోమవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా మత్స్యశాఖ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చిన్నపిల్లల చేపలను వదిలారు. అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మత్స్యశాఖ సంబంధించిన మత్సశాఖ వారు తమ కుటుంబ సభ్యుల బాగోగులు ఉండాలనే మేరకు తుంగభద్రం నదిలో వదిలిన చిన్న చేప పిల్లల ద్వారా నదిలో కుటుంబాలు పోషించుకునే విధంగా నదిలో వదిలిన చిన్న చేపలను కాపాడుకుంటూ తమ కుటుంబాలను కాపాడుకుంటూ ఉండాలనే దిశా దశ నిర్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం లక్షల విలువచేసే చిన్న చేపలను నదులలో మత్స్యశాఖ అధికారుల సూచనల మేరకు నదిలో వదలడం జరిగిందని మత్స్యశాఖ కుటుంబా వారు తెలిపారు . మత్స్యశాఖ కుటుంబ సభ్యులు తుంగభద్రా నదిలో రాష్ట్ర ప్రభుత్వం చిన్న పిల్లలను వదలడం చాలా సంతోషకరమని అధికారులకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టుబడ్డ వాహనాలకు వేలం పాట
## - ఎక్సైజ్ సీఐ రమణయ్య

**తెలకపల్లి మేజర్న్యూస్:** తెలకపల్లి మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 26న మంగళవారం ఉదయం11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇటీవల నేరాల్లో పట్టుబడ్డ వాహనాలకు నాగర్ కర్నూలు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రమణయ్య సోమవారం తెలిపారు ఆసక్తిగలవారు 5 వేల రూపాయలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని వారు కోరారు ఒకవేళ వేలంపాటలో వాహనం రాకపోతే అదే రోజు మధ్యాహ్నం డిపాజిట్ రూపాయలు వేలంపాట దారులకు చెల్లించనున్నట్లు వారు తెలిపారు.

# ఏక్కడ కూడా ఫుడ్ పాయిజనింగ్ సమస్యలు తలెత్తకూడదు

### - సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకె ప్రభుత్వం 40% మేస్ చార్జీలు పెంచింది
### - వార్డెన్లు వసతి గృహాల అధికారుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్న్యూస్:** సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకే ప్రభుత్వం మెస్ చార్జీలను 40% పెంచిందని, కాబట్టి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే దిశగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్ చార్జీలను 40% ప్రభుత్వం పెంచిందన్నారు. కాబట్టి ఫుడ్ పాయిజన్ జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, వార్డెన్లపై ఉందన్నారు. ముడి సరుకులు నిల్వ చేసే స్టోర్ రూమ్లు పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రల శుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలతో మెనూ సిద్ధం చేయాలన్నారు. పప్పులు, ఇతర దినుసుల నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆర్వో ప్లాంట్ల పనితీరును పరిశీలించాలని, సురక్షిత తాగునీరు అందించాలని సూచించారు. వారానికి కనీసం మూడుసార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలి - కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ధన్వాడ మండల పరిషత్ కార్యాలయం , తాసిల్దార్ కార్యాలయం మండల మహిళా సమాఖ్య కార్యాలయంను కలెక్టర్ సోమవారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని కలెక్టర్ ప్రశ్నించగా, సుమారు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల లింక్ ను జతపరుస్తూ, వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని అన్నారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. అనంతరం కిష్టాపూర్ గోటూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో సన్న, దొడ్డు రకం ఏ మేరకు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. సన్నారకం వడ్లకు ప్రభుత్వం ?500 బోనస్ 48 గంటల్లో ఇస్తుందని తెలిపారు. రైతులు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తలపాలని కోరారు. అనంతరం కలెక్టర్ ధన్వాడ లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ ను తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా వండి పెట్టాలని ఏజెన్సీ వారికి సూచించారు. పాఠశాలలో 300 మంది విద్యార్థులు ఉన్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల తీరుపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వంట ఏజెన్సీని టర్మినేట్ చేసి ఇతరులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ, డి. ఎం. సివిల్ సప్లై అధికారి తహసిల్దార్, అధికారులు ఉన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి - జడ్చర్ల మినీ స్టేడియానికి 9 కోట్ల నిధులతో సింథటిక్ ట్రాక్ మంజూరు




**జడ్చర్ల మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సూచించారు. జడ్చర్ల కేంద్రంలోనీ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న 68వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఎస్ జి ఎఫ్ యు -19 ఫుట్ బాల్ టోర్నమెంట్ (2024-25) కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తో కలిసి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మహబూబ్నగర్ జిల్లాలోవిద్యార్థులు క్రీడలలో ముందంజలో రాణించాలని త్వరలోనే క్రీడా పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు. జడ్చర్ల కేంద్రంలోనీ డిగ్రీ కళాశాల మినీ స్టేడియం గ్రౌండ్ కి రూ.9 కోట్ల నిధులతో సింథటిక్ ట్రాక్ మంజూరు చేయించానని అన్నారు. అలాగే అథ్లెటిక్స్ క్రీడలు ఆడుకోవడానికి ఇండోర్ స్టేడియం కూడా మంజూరు చేయిస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో మినీ స్టేడియాన్ని క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొనేటి పుష్పలత , మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజు గౌడ్, ఇంచార్జ్ డిఐఒ, ఎంఈఓ మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి : తహసిల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలను తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం, కూరగాయలు, సరుకులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఇబ్రహీం మాట్లాడుతూ విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందించడమే కాకుండా విద్య పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు, తహసిల్దార్ వెంట పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757